నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

**మరోసారి అవకాశం ఇవ్వండి**

మీ అందరి ప్రేమాభిమానాలతో పెద్దపల్లి ఎమ్మెల్యేగా రెండు సార్లు పనిచేసిన. పెద్దపల్లి నియోజకవర్గ చరిత్రలో ఇప్పటి వరకు ఎన్నడూ జరగని అభివృద్ధి నా హయాంలోనే జరిగింది. అదంతా మీ కండ్ల ముందే ఉన్నది. మరోసారి నన్ను ఆశీర్వదించండి. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ చేయండి. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్త. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో అగ్రగామిగా నిలుపుత.

**- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి**

## కాంగ్రెస్‌ను నమ్మితే భూములు ఖతమే



- పథకాలు పోతయ్.. జీవితాలు ఆగమైతమ్
- ధరణి లేకుంటే పాత రోజులే వస్తయ్.. ధరలు పడిపోతయ్
- సాగు విస్తీర్ణం తగ్గుతది.. బతుకు ఆగమైతది
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనమైతది
- మళ్లీ వలసలు మొదలవుతయ్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతాంగం
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతుబిడ్డ కేసీఆర్‌కు అండగా ఉంటామని స్పష్టీకరణ

మధ్యపేజీలో..

## 30న దమ్ము చూపాలి.. దుమ్ము లేపాలి

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు అద్భుత తీర్పునివాలి



సుల్తాబాద్ రోడ్‌లో జైకొడుతున్న మంత్రి కేటీఆర్, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ప్రజలు

- ఇక్కడ గెలిచేది మనోహరన్నే.. అక్కడ సీఎం అయ్యేది కేసీఆరే
- సెంటిమెంట్ మాటలకు లొంగితే గోసపడుతం
- ఆలోచించి ఓటు వేస్తే బాగు పడుతం
- దాసరిని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం
- సుల్తానాబాద్ రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

..12లో

'కత్తి ఒకరికిచ్చి యుద్ధం ఒకర్ని చేయాలంటే కుదరదు. పెద్దపల్లి మరింత అభివృద్ధి జరగాలన్నా.. కొత్త మండలాలు కావాలన్నా.. ఎలిగేడులో పోలీస్ స్టేషన్ రావాలన్నా.. రైతులు బాగుండాలన్నా అక్కడ కచ్చితంగా కేసీఆర్ ఉండాలి. ఇక్కడ మనోహర్‌రెడ్డి గెలువాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం పెద్దపల్లిలో ఆయన రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 30న పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు దమ్ము చూపాలని, దుమ్ము లేపాలని, అద్భుతమైన తీర్పునివ్వాలని కోరారు. బ్రహ్మాండంగా పనిజేసే నాయకుడు దాసరిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతందని చెప్పారు. 'నేనోడిపోయిన.. నీ దండం పెడుత.. లేకపోతే నేను చచ్చిపోత' అనే సెంటిమెంట్లకు పడిపోవద్దని, ఆ మాటలు విని నమ్మితే మన బతుకులు ఆగమవుతాయని హెచ్చరించారు.

**- పెద్దపల్లి, నవంబర్ 27(నమస్తే తెలంగాణ)**



## అట్లయితే కౌలుకు భూమి దొరుకుతదా..?

కాంగ్రెసోళ్లు రైతులపై కక్షకట్టిన్రు. మేం మంచిగుండుడు చూసి ఓర్వలేకపోతున్రు. అందుకే పథకాలపై విషం కక్కుతున్రు. ధరణిని తీసేసి పాత పద్ధతినే రైతుల మీద రుద్దేందుకు కుట్రలు చేస్తున్రు. అందుల కౌలుదారు కాలమ్ పెడుతమంటున్రు. అట్ల పెడితే ఏమన్న ఉంటదా..? భూ యజమానులు కౌలుకు ఇస్తరా..? నాకు రెండెకరాలుంటే.. మరో మూడె కరాలు కౌలుకు చేస్తున్న. ఈ కాంగ్రెసోళ్లు గిట్ల పరేషాన్ చేస్తే భూములున్నోళ్లు ఎవరు కౌలుకు ఇస్తరు? పంట పండిద్దామనుకునేటోళ్లకు భూమే దొరకది. ఉన్న భూమి పోతదేమోనని యజమానులు భయపడతరు. ఇది మంచి విధానం కాదు. ఇంకా రైతుబంధు యజమానికో.. కౌలుదారుకో ఇస్తమని మళ్లో పంచాయతీ షురూ చేసిన్రు. ఇట్ల ఆగం చేసుడు సరికాదు. ఇప్పుడు ఏకంగా రైతుబంధు పైసలు పడకుంట చేసిన్రట? ఈళ్లేం మనుషులు గింత ఘోరమా..? మరో దిక్కు ఎవుసానికి 24 గంటల కరెంటేందుకు? మూడు గంటలు సాలంటున్రు. వీళ్లు ఎద్దు తెల్వదు.. ఎవుసం తెల్వదు. వాళ్లత్తె మళ్లీ చీకటి రోజులత్తయి. కొట్లాటలు మొదలైతయి. ధరలు పడిపోతయి. ఉన్న భూమిని ఇడిసిపెట్టి కూలినాలీ చేస్కోని బతకాల్సి వత్తది. అందుకే వాళ్లు రావద్దు.. వాళ్ల పాలన మనకొద్దు. రైతులందరికీ మంచిజేత్తున్న కేసీఆర్ దిక్కే ఉండాలె.

**- రాచకొండ మల్లయ్య, దేవునిపల్లి (పెద్దపల్లి కమాన్)**

## కారుకు ఓటేసి సారు రుణం తీర్చుకోవాలి



గోదావరిఖని : కోరుకంటి చందర్‌కు మేకపిల్లను అందజేస్తున్న రాజన్నల సంఘం నాయకులు

..9లో

- సీఎం కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాలకు మేలు
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అంబేద్కర్‌నగర్, జీడీకే-11ఏ గనిపై ముమ్మర ప్రచారం
- అడుగడుగునా సాదర స్వాగతం

## కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి



మంథని రూరల్ : గుంజపడుగులో పార్టీలో చేరిన మహిళలతో పుట్ట మధూకర్

- నన్ను గెలిపిస్తే గుంజపడుగు మండలం ఏర్పాటు
- ఆరెంద మానేరుపై బ్రిడ్జిని నిర్మిస్తా
- సీఎం కేసీఆర్ సహకారంతో వెయ్యి కోట్లు తెస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- మండలంలో ప్రచారం

.. 9లో

## ష్.. గప్‌చుప్

నేటి సాయంత్రం నుంచి ప్రచారం బంద్

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి నేడు తెరపడనున్నది. దాదాపు నెల రోజుల నుంచి హోరాహోరీగా సాగుతున్న క్యాంపెయిన్, మంగళవారం సాయంత్రం 5 గంటలకు బంద్ కానున్నది. గురువారం పోలింగ్ నేపథ్యంలో 48 గంటల ముందే ఓట్ల అభ్యర్థన నిలిపి వేయాల్సి ఉండగా, జిల్లాల వారీగా యంత్రాంగం మరింత నజర్ పెట్టింది. ఎల్లుండి పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నది. నేటి సాయంత్రం 5గంటల నుంచి డిసెంబర్ ఒకటో తేదీ ఉదయం 7గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నది. ఇటు సోమవారం ఎక్కడికక్కడ ప్రచారం హోరెత్తింది.

**- పెద్దపల్లి, నవంబర్27 (నమస్తే తెలంగాణ)**

..2లో

## ఎన్టీపీసీలో కరెన్సీ కట్టలు

..2లో

- కృష్ణానగర్‌లో రూ. 2 కోట్ల 18లక్షల 90 వేలు, బీ పవర్ హౌజ్ వద్ద రూ. 50లక్షలు స్వాధీనం